Truth of News
# సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 209 | బుధవారం 21 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఇకపై నితిన్ నబినే నా బాస్..

- నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



2లో

## ఎవరికీ జవాబుదారీతనం లేదు

### - లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:**

మంగళవారం తెల్లవారుజామున గ్రేటర్ నోయిడా 150 ప్రాంతంలో మురుగు కాలువలో కారు పడి 27 ఏళ్ల యువరాజ్ మెహతా అనే వ్యక్తి మృతి చెందాడు. ఇతను సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఈ ఘటనపై జవాబుదారీతనం లేకపోవడంపై

- మిగతా 2లో..

## పాలసీలు చూసి పెట్టుబడులు పెట్టండి

- దావోస్ స్ఫూర్తితోనే అభివృద్ధి సాధిస్తున్నాం
- సిఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్లో సీఎంచంద్రబాబు




**అమరావతి - సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో అమలు చేస్తున్న పాలసీలను చూసి, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

దావోస్లో మంగళవారం భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) అధ్వర్యంలో జరిగిన బ్రేక్ఫాస్ట్ సెషన్లో ఆయన 'భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఎపి సానుకూలతలు' అనే అంశంపై మాట్లాడుతూ సాంకేతికతతో పాటు వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ రాష్ట్రంలో ఎప్పటికప్పుడు పాలసీలను రూపొందిస్తున్నట్లు వివరించారు. పరిశ్రమలు పెట్టాలనుకునే వారికి ఈ పాలసీలు ఎంతో అనుకూలంగా ఉంటాయని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే ప్రపంచ స్థాయి పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో కొత్త ఆలోచనలు పంచుకుంటున్నానన్నారు. ఆలోచనలను పంచుకోవడంలూ తెలుగు ప్రజలు ముందుంటారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఈ ఏడాదే డ్రోన్ అంబులెన్స్ సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దావోస్ వచ్చిన ప్రతిసారీ తాను కొత్త అంశాలను నేర్చుకుంటున్నాన్నారు. ఇక్కడకు వచ్చే 2047 నాటికి భారత్ ప్రపంచశక్తిగా ఎదుగుతుందని, ఆ గ్రోత్ స్టోరీని ప్రతి ఒక్కరూ చూస్తారన్నారు. పెట్టుబడులకు భారత్, ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానాలుగా చంద్రబాబు అభివర్ణించారు.

- మిగతా 2లో..

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి...
## ఏపీలో మాత్రం స్థిరమైన ప్రగతి

- దావోస్‌లో మంత్రి నారా లోకేశ్
- దావోస్ వేదికగా ఏపీ ఇన్నోవేషన్ విజన్
- మంత్రి నారా లోకేశ్ కీలక ప్రసంగం
- ఆవిష్కరణ-పరిశ్రమ మధ్య అంతరాలు తొలగిస్తామని వెల్లడి
- రతన్ టాటా హబ్‌తో స్టార్టప్‌లకు ఊతం
- దావోస్‌లో ఏపీ ప్రగతిని వివరించిన లోకేశ్




**అమరావతి - సూర్య వాస్తవం:**

ఆవిష్కరణకు, పరిశ్రమకు మధ్య ఉన్న అంతరాలను తొలగించి, దీర్ఘకాలిక రాబడులు ఇచ్చే విశ్వసనీయమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్?ను ఆంధ్రప్రదేశ్?లో నిర్మిస్తున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో భాగంగా, "ధృడమైన ఆవిష్కరణల కోసం పెట్టుబడులను బలోపేతం చేయడంలో మనం ఎక్కడ?" అనే అంశంపై జరిగిన చర్చాగోష్టిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరణలకు పెట్టుబడులు ఎందుకు కొరవడుతున్నాయి, ఈ కారణంగా ఇన్నోవేషన్ ఎలా నిలిచిపోతోంది, ఈ సమస్యను అధిగమించడానికి అంతర్జాతీయంగా ఎలా దృష్టిసారించాలనే అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

**ప్రపంచ పెట్టుబడులపై ఉద్రిక్తతల ప్రభావం**

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక విభజన, పర్యావరణ సంక్షోభాలు ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్

- మిగతా 2లో..

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

- వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు
- వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు
- వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు



2లో

## ఏఐతో మెరుగైన పాలన

- -- వేగవంతమైన పౌరసేవలు సాధ్యం
- - దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం ఏ రేవంత్‌రెడ్డి
- -- పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

**హైదరాబాద్- సూర్య వాస్తవం:**




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ద్వారా పాలనను మరింత మెరుగ్గా నిర్వహించ వచ్చని సీఎం ఏ రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సాంకేతికత వినియోగం వల్ల తెలంగాణలో పౌర సేవలను మరింత సమర్ధవంతంగా, వేగవంతంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఏఐ వినియోగంలో రాష్ట్రం ముందు వరుసలో ఉందనీ, దాన్ని మరింత విస్తరించేందుకు విదేశీ పెట్టుబడుల్ని ఆహ్వానిస్తుందని తెలి పారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్)లో పాల్గొనేందుకు మంగళవారం అక్కడకు వెళ్ళిన సీఎం బృందానికి ఘన స్వాగతం లభించింది. తొలిరోజు వాణిజ్య సదస్సులో సీఎం బృందం బిజీబిజీగా గడిపింది. అనేక ప్రముఖ వాణిజ్య సంస్థలతో చర్చలు జరిపారు. సీఎంతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారులంతా వేర్వేరుగా ఆయా ఫోరంలలో

- మిగతా 2లో..



## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

- ఉగాది నుంచి 50శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలుకు పవన్ కల్యాణ్ ఆదేశం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యం
- ప్రాజెక్టులో అన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలని స్పష్టం
- కాలుష్యాన్ని నియంత్రించే, స్వజాతి మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశం

**అమరావతి - సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి,

- మిగతా 7లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఇకపై నితిన్ నబినే నా బాస్..

- నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్ర?మే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు. అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్?ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# ఎవరికీ జవాబుదారీతనం లేదు

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్?లోని యోగి ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. 'రోడ్లు, వంతెనలు, మంటలు, నీరు మనుషుల్ని చంపుతాయి. అవినీతి, ఉదాసీనత సైతం చంపేస్తుంది. భారత దేశ పట్టణాల పతనానికి డబ్బు, సాంకేతికత లేదా పరిష్కారాలు లేకపోవడం కారణం కాదు.. కేవలం జవాబుదారీతనం లేకపోవడం వల్లే జరుగుతుంది. టిఐఎన్ఎ : దేర్ ఈజ్ నో అకౌంటబులిటీ' రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని గౌతమ్? బుద్ధ నగర్? సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ సదర్ అశుతోష్ గుప్తా వెల్లడించారు. కుమారుడి మరణంపై యువరాజ్ తండ్రి రాజ్‌కుమార్ మెహతా మీడియాతో మాట్లాడుతూ.. 'నా కొడుకు ప్రాణాల్ని రక్షించుకోవడానికి ఎంతో ప్రయత్నించాడు. అక్కడున్న ప్రజల్ని కాపాడమని కేకలు వేశాడు. కానీ అక్కడున్న జనం చూస్తూ ఉండిపోయారే తప్ప సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. పైగా వీడియోలు తీసుకున్నారు. నా కొడుకు ప్రాణాల్ని కాపాడుకోవడానికి రెండు గంటలు కష్టపడ్డాడు. ఆ సమయంలో అక్కడున్న అధికారులు, సిబ్బంది నా కొడుకును కాపాడలేదు. వారి దగ్గర ఎవరూ డ్రైవర్లు లేరు. ఈ సంఘటన జరగడానికి పరిపాలన నిర్లక్ష్యమే కారణం' అని ఆయన అన్నారు

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు

# వసూలు చేయవద్దు

**హైదరాబాద్ - సూర్య వాస్తవం:**

తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్?ల విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్?లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్‌లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్‌లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్

# సిద్ధం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో '50శాతం గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# పాలసీలు చూసి పెట్టుబడులు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు కూడా పాల్గొన్నారు. వారినుద్దేశించి 'అందరం కలిసి టీమ్ ఇండియాగా పనిచేద్దాం' అని బాబు అన్నారు.

**ప్రపంచ దేశాలకు గ్రీన్ అమ్మోనియా**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు ఒక చరిత్ర సృష్టించిందని చంద్రబాబు చెప్పారు. ఇకపై ప్రపంచ దేశాలకు కూడా ఎగుమతి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వెయ్యి కిలో మీటర్ల సాగర తీరం రాష్ట్రానికి బలంగా ఉందని, ఓడరేవులు, విమానాశ్రయాలు కూడా -- పెట్టుబడులకు ఆసరాగా ఉంటున్నాయని చెప్పారు. అలాగే ప్రకృతి సేద్యంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, వచ్చే మూడు నాలుగేళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా సాగుతున్నామన్నారు.

**గూగుల్ క్లౌడ్ సిఇఓతో భేటీ**

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును వేగవంతం చేయాలని గూగుల్ క్లౌడ్ సిఇఓ థామస్ కురియన్ను చంద్రబాబు కోరారు. ఈ కేంద్ర0 ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని చెప్పారు. దీనివల్ల ఇతర రంగాల అభివృద్ధి కూడా సాధ్యమవుతుంద న్నారు. తరువాత దావోస్ సదస్సులో ఇండియా లాంజ్ ప్రారంభ కార్యక్రమంలో కూడా చంద్రబాబు మాట్లాడారు.

**క్వాంటం ఇన్నోవేషన్ కేంద్రం నెలకొల్పండి**

అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఐబిఎం సిఇఓ అర్విండ్ కృష్ణను ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు.

ఆయనతో ప్రత్యేకంగా సమావేశమైన సందర్భంగా క్వాంటంపై చర్చించారు. ఆర్టిఫిషి యల్ ఇంటలిజెన్స్లో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా 50 లక్షల మందికి శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించిన విషయాన్ని చంద్రబాబుకు అర్విండ్ కృష్ణ వివరించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని ఆయన హామీనిచ్చారు.

# ఏఐతో మెరుగైన పాలన

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 గురించి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా కంపెనీల ప్రతినిధుల్ని కోరారు. ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ నిర్వహించిన 'ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ బిల్డింగ్ కంపెటీటివ్‌నెస్' అంశంపై జరిగిన ఉన్నతస్థాయి సమా వేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి నిర్వహణకోసం వినియోగిస్తున్న సాంకేతికత, ఆర్థిక వసూళ్లు, పట్టణ, గ్రామీణ పరిపాలనలో సాంకేతికత వినియోగం వంటి పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏఐ వినియోగంతో పరిపాలనను ఎలా పరుగులు పెట్టించొచ్చో వివరించారు. ఆ సాంకేతికతకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత గురించి చెప్పారు. వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా, మరోవైపు పరిష్కారంగా మారుతోందని విశ్లేషించారు. ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఏఐ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండజాలవని స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక లక్ష్యం మూడు ట్రిలియన్ డాలర్ల గురించి ప్రస్తావించారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్? ప్రాంతాలు అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. స్మార్ట్? ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్? సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై ఈ సదస్సులో చర్చించారు. సమావేశంలో ఈజిప్ట్ పెట్టుబడులు, విదేశీ వాణిజ్య మంత్రి హస్సన్ ఎల్కహతీబ్, ఎమరాల్డ్ ఏఐ సీఈఓ వరుణ్ శివరామ్, ప్రపంచ మేధోసంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీఓ) డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, జర్మనీ డిజిటల్ మంత్రిత్వశాఖ మంత్రి కార్ స్టెన్‌వైల్డ్ బెర్గర్, నోకియా సీఈఓ జస్టిన్ హోటార్డ్, హిటాచి సీఈఓ తోషియాకి టోకునాగా తదితరులు పాల్గొన్నారు.

**సీఎం బృందానికి ఘన స్వాగతం**

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు-2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ప్రతినిధి బందం సోమవారం రాత్రి స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ నగరానికి చేరుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్?రెడ్డి సారధ్యంలోని ప్రతినిధి బందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. స్విట్జర్లాండ్?లోని భారత రాయబారి మదుల్ కుమార్ సీఎం బృందానికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్‌లో నాలుగు రోజులపాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో ఈ బందం పాల్గొంటున్నది. మంగళవారం తొలిరోజు పలు రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం భేటీ అయ్యింది.

**పలువురు ప్రముఖులతో సీఎం భేటీ**

దావోస్?లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బందం మొదటి రోజున బిజీ బిజీగా గడిపారు. ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ ఛైర్మెన్ అలోన్ స్టోపెల్‌తో ముఖ్యమంత్రి ఏరేవంత్ రెడ్డి బృందం భేటీ అయ్యింది. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారాలపై చర్చించారు. అలాగే ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ ఇన్నోవేషన్‌తో పాటు హెల్త్‌టెక్, అగ్రి-టెక్, సైబర్‌సెక్యూరిటీ, ఎరోస్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్?లకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వామ్యం పంచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి కనబర్చింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్‌హబ్ ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలను ప్రశంసించారు. నెదర్లాండ్స్?లోని తమ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బందం సందర్శించాలని ఆహ్వానించారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ కోసం కలిసి పనిచేస్తాం- యూఏఈ**

భారత్? ఫ్యూచర్? సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్?తౌక్?అల్? మార్రీ తెలిపా రు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్?లో సీఎం రేవంత్? రెడ్డితో మంగళవారంనాడాయన భేటీ అయ్యారు. యూఏఈ, తెలంగాణ ప్రభుత్వాల అధి కారులతో సంయుక్త టాస్క్?ఫోర్స్? ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్? క్లస్టర్?తో కలిసి పనిచేస్తామని తెలిపారు.

**గూగుల్ ఆసక్తి**

ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్?లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారాన్ని అందించేందుకు గూగుల్ సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ చేసింది. ఆ సంస్థ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజరు గుప్తా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. పలుఅంశాలపై వారిరువురూ సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి క్యూర్, ఫ్యూర్, రేర్ అభివృద్ధి నమూనా గురించి వివరించారు.

**'యూనిలీవర్?' ప్రతినిధుల భేటీ**

దావోస్‌లో తెలంగాణ రైజింగ్ బృందంతో యూనిలీవర్ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ఆసంస్థ చీఫ్ సప్లరు చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్తో సీఎం బృందంతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జీసీసీ ఏర్పాటు అంశంపై చర్చించారు.

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి...

# ఏపీలో మాత్రం స్థిరమైన ప్రగతి

(మొదటిపేజీ తరువాయి)

నివేదికను ఉటంకిస్తూ, 2024లో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు భారీగా తగ్గాయని గుర్తుచేశారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం నిలకడగా ముందుకెళు తోందని, అందుకు తమ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని స్పష్టం చేశారు. పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల్లో 31 శాతం, నీరు-స్వచ్ఛత రంగాల్లో 30 శాతం, వ్యవసాయ-ఆహార రంగాల్లో 19 శాతం చొప్పున పెట్టుబడులు తగ్గడం ఆందోళనకరమని అన్నారు. లాభాలపైనే దృష్టి పెట్టే ప్రైవేట్ సంస్థలు ప్రాథమిక పరిశోధనలపై తక్కువగా ఖర్చు చేస్తాయని, ఈ అంతరాన్ని ప్రభుత్వాలే పూరించాలని సూచించారు. ప్రభుత్వాలు గ్రాంట్లు, ఆర్ అండ్ డి సబ్సిడీలు, వ్యూహాత్మక రంగాల్లో నేరుగా పెట్టు ఒబడులు పెట్టడం ద్వారా ఆవిష్కరణలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.

**స్వల్పకాలిక ప్రయోజనాలు కాదు.. దీర్ఘకాలిక నమ్మకమే ముఖ్యం**

పెట్టుబడులను ఆకర్షించడం అంటే కేవలం కొన్ని సంస్థలను తీసుకురావడం కాదని, ఆవిష్కరణలకు అవసరమైన స్థిరమైన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడమని లోకేశ్ అన్నారు. "భారత్‌లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మేము, స్వల్పకాలిక ప్రోత్సాహకాల కన్నా నమ్మకం, సామర్థ్యం, దీర్ఘకాలిక నిబద్ధత ఉంటేనే ఆవిష్కరణలు వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నాం" అని ఆయన తెలిపారు. ఈ దిశగా తమ ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు చేపట్టిందని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లకు అండగా నిలుస్తోందని వివరించారు. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్, సిస్కో, ఎల్‌డటీ టెక్నాలజీ సర్వీసెస్ వంటి దిగ్గజాలతో కలిసి ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, పరిశోధన-అభివృద్ధిపై నేరుగా పెట్టుబడులు పెడుతున్నామని, దీనివల్ల వినూత్న ఆలోచనలు వేగంగా స్టార్టప్?లుగా మారుతున్నాయని పేర్కొన్నారు.

**ప్రతిభ, పాలనే మా బలం**

కేవలం పరిశ్రమలపైనే కాకుండా, ప్రతిభపైనా పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్?లోని స్థానిక ప్రతిభావంతులు ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు చూపగలరన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇందుకోసం పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ అండ్ డిని ఏకీకృతం చేస్తూ, ప్రపంచ భాగస్వామ్యులకు విశ్వసనీయమైన వేదికగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనిశ్చితి లేని పారదర్శక పాలసీలు, డిజిటల్ గవర్నెన్స్, పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎస్క్రో మెకానిజం వంటివి స్థిరమైన ఆవిష్కరణలకు ఊతమిస్తున్నాయని వివరించారు. ఈ విధానాల వల్లే కేవలం 18 నెలల వ్యవధిలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ద్వారా రూ. 8.75 లక్షల కోట్ల (97 బిలియన్ డాలర్లు) విలువైన 211 ప్రాజెక్టులను ఆమోదించామని, వీటి ద్వారా 8.36 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.

**త్రిముఖ వ్యూహంతో ముందుకు**

ఏపీ ప్రభుత్వం త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందని లోకేశ్ వివరించారు. ఇందులో భాగంగా వివిధ రంగాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా అభివృద్ధి, విశ్వవిద్యాలయాలు-నైపుణ్య సంస్థలతో పరిశ్రమలను అనుసంధానించడం, దీర్ఘకాలిక విలువను సృష్టించే విధానాలను రూపొందించడంపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేసే 'ట్రిపుల్ హెలిక్స్ మోడల్' ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. క్లీన్ ఎనర్జీ రంగంలో 2047 నాటికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి, 167 గిగావాట్ల క్లీన్ ఎనర్జీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. క్వాంటమ్ కంప్యూటింగ్ కోసం క్వాంటమ్ వ్యాలీ, దేశంలోనే తొలి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటి భవిష్యత్ టెక్నాలజీ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు.

# సంపాదకీయం

## ఇస్రోకు ఏమైంది....




ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది. ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది. కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు. కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు. ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్-1, మంగళ్యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్-1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది. కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు. కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది. పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్-స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.'ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ -స్పేస్ పేర్కొంది. ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్-స్పేస్ వెల్లడించింది. ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది.

'అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పీఎస్ఎల్వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు. 'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు.'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్‌ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్‌ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు.'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది. దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది. చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు. పీఎస్ఎల్వీ-సీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు. ఈ దశకు చేరుకున్నాక ఒక పెద్ద సమస్య ఎదురైనట్లు తెలిపారు. ఆవిరి పీడనం తగినంత లేకపోవడమే ఈ సమస్య రావడానికి కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారని పేర్కొన్న వెంకటేశ్వరన్, దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని సులభంగా వివరించే ప్రయత్నం చేశారు.'గాలితో నిండిన బెలూన్ మూతిని తెరిస్తే అది వ్యతిరేక దిశలో వేగంగా వెళ్తుంది. కానీ, బెలూన్ మూతినివెడల్పుగా తెరిస్తే, గాలి వేగంగా బయటకు వెళ్లిపోయి బెలూన్ వేగం మారొచ్చు. రాకెట్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. రాకెట్ నడుస్తున్నప్పుడు, దాని పొగ బయటకు వచ్చే ముక్కు భాగం (నాజిల్) వద్ద అనుకున్న స్థాయిలో ఒత్తిడి (ప్రెజర్) ఏర్పడలేదు' అని ఆయన వివరించారు. అయితే నాజిల్ వద్ద ఈ పీడనం సరిగ్గా ఏర్పడకపోవడానికి కారణం ఏమిట నేదే ఇక్కడ అసలు సమస్య.'నాజిల్ విరిగి ఉండొచ్చు. లేదా పీఎస్3 ఇంధనంలో సమస్య ఉండొచ్చు. అంటే రాకెట్‌లో ఘన ఇంధనాన్ని నింపేటప్పుడు సరైన నిష్పత్తిలో అది లేకపోవచ్చు. అసలైన కారణం ఏమిటనేది ఇస్రో ఇంకా ప్రకటించలేదు' అని వెంకటేశ్వరన్ చెప్పారు. "అయితే, 2025 మే నెలలో విఫలమైన సీ61 ప్రాజెక్టులో కూడా సరిగ్గా ఇదే మూడో దశలో ఇటువంటి సమస్యే రావడం ఆందోళనకరమని" ఆయన అన్నారు. "దీనికి సంబంధించిన నివేదికను బహిరంగంగా విడుదల చేయలేదని" కూడా ఆయన తెలిపారు. 'ఒక రాకెట్ ప్రయోగం తర్వాత దానికి సంబంధించిన పూర్తి నివేదిక తయారు చేస్తారు. ఈ నివేదిక ద్వారానే ఇస్రోకు విడిభాగాలు అందించిన వారు నాణ్యమైనవి ఇచ్చారా? ఇస్రోలో తగినంతగా పరీక్షలు చేయకుండానే పంపించారా? ఎవరిది తప్పు? అసలు తప్పు ఎక్కడ జరిగింది? అనేది తెలుసుకోవడం సాధ్యమవుతుంది.

# ఏపీ లిక్కర్ కేసులో ఈడీ ఎంట్రీ...

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఏపీ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి మారినట్లు స్పష్టం అవుతుంది. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. అక్కడ బిజెపి సారథ్యం వహిస్తోంది. ఏపీలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నడుస్తోంది. ఈ రెండు చోట్ల పరస్పరం బిజెపి, టిడిపి కలిసి ముందుకు సాగుతున్నాయి. అయితే ఏపీ విషయానికి వస్తే ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో బిజెపి ఉదాసీనంగా ఉందన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. కొన్ని రకాల వ్యాఖ్యానాలు చేశారు. బిజెపి వైఖరిని తేల్చి చెప్పారు. త్వరలో కొన్ని రకాల సంచలనాలు నమోదవుతాయని కూడా సంకేతాలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. మద్యం కుంభకోణం కేసును ఏపీ సిఐడి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంతమంది అరెస్టులు జరిగాయి. అందులో కొందరు బెయిల్ పై బయటకు వచ్చారు. అలానే సుప్రీంకోర్టు వరకు వెళ్లి అరెస్టును తప్పించుకోవాలని చూశారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. కానీ ఆయనకు అవకాశం దక్కలేదు. అరెస్టు తప్పలేదు. ఎలాగోలా బెయిల్ పై బయటకు వచ్చారు మిథున్ రెడ్డి. కానీ అంతకంటే ముందే ఈ కేసులో నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన మాత్రం అరెస్ట్ కాలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఈ కేసులో సహకారం అందించడం వల్లే అరెస్టు కాలేదని ప్రచారం జరిగింది. అయితే ఈ




విషయంలో ఎంత వాస్తవం ఉందో తెలియదు కానీ.. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేతలను ఇరకాటంలో పెట్టింది మాత్రం విజయసాయిరెడ్డి. ఇప్పుడు అదే విజయసాయి రెడ్డికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నుండి పిలుపు వచ్చింది. ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని ఈడి నోటీసులు ఇచ్చింది. అది గడవక ముందే ఈరోజు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సైతం ఈడి నోటీసులు ఇచ్చింది. 23న విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొంది. అయితే ఇప్పటివరకు వైసీపీ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భిన్న వైఖరితో ఉందన్న ప్రచారం సాగింది. గత స్నేహాన్ని దృష్టిలో పెట్టుకుని వైసీపీ విషయంలో కొంత మినహాయింపు వస్తుందని ఆ పార్టీ నేతలు భావించారు. అందుకే వైసిపి విమర్శలు కేవలం టిడిపి, జనసేనకు మాత్రమే పరిమితం అయ్యేవి. కానీ ఇప్పుడు ఈ డి మద్యం కుంభకోణం కేసులో ఎంట్రీ ఇచ్చింది.. నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు విచారణకు పిలిచింది. బిజెపి మారిన వైఖరిని ఇది స్పష్టం చేస్తోంది. సరిగ్గా ఇదే సమయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఈ కేసులో సంచలనాలు నమోదు కాబోతున్నాయని తేల్చి చెప్పారు. దీంతో పొలిటికల్ వర్గాల్లో విస్తృతమైన చర్చ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వైసీపీలో అంతర్గతంగా అసంతృప్తి

**విజయవాడ - సూర్య వాస్తవం**

ప్రస్తుతం వైసీపీలో అంతర్గతంగా అసంతృప్తి పెరుగు తోందన్న మాట ఆ పార్టీ నాయకుల నుంచే విని స్తోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకు ఎంచుకున్న వ్యూహాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వడం లేదని వారు భావిస్తు న్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం వైసీపీ చేస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఇవన్నీ గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే ప్రారంభ మయ్యాయని, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటికి క్రెడిట్ తీసుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ ప్రచారం ప్రజల్లో పెద్దగా ప్రభా వం చూపడం లేదని పార్టీ నేతలే అంగీకరి స్తున్నారు. ఏ పని చేసినా అది జరిగినప్పుడే చెప్పుకోవాలి అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందని అంటున్నారు. నిజంగా ఆ పనులు అప్పట్లో జరిగి ఉంటే, అప్పుడే వాటిని ప్రజల ముందు బలంగా ఉంచాల్సిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పుడు ఆలస్యంగా చెప్పు కుంటున్న మాటలకు ప్రజలు పెద్దగా స్పందించడం లేదని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకొక వైపు సోషల్ మీడియా ప్రచారం కూడా పార్టీకి కలిసి రావడం లేదన్న చర్చ జరుగుతోంది. ముఖ్య మంత్రి,



మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటున్న కార్యక్రమాల్లో చేసిన వ్యాఖ్యలను కోట్ చేస్తూ, వాటిని వక్రీకరించి పోస్టులు పెట్టడం ద్వారా లాభం ఉంటుందని భావించారు. కానీ ఈ ప్రయత్నం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని నేతలే చెబుతున్నారు.

ఇలాంటి అనుచిత ప్రచారం వల్ల ప్రభుత్వానికి నష్టం కంటే, తమకే నష్టం జరుగుతోందన్న భావన పార్టీ లోపల పెరుగుతోంది. మొత్తంగా చూస్తే వైసీపీ ఎంచుకున్న రాజకీయ ఎత్తులు పనిచేయడం లేదన్న భావన బలపడుతోంది. ఇదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న నాయకుల సంఖ్య కూడా పెరుగుతోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ముందుగా వీరిని నిలువరించాల్సిన అవసరం ఉందని కొందరు సూచిస్తున్నా, అధిష్టానం నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని అంటు న్నారు. పోయేవారు పోతే పోనీయండి అన్న ధోరణి కొనసాగుతుండటంతో మిగిలిన నాయకు ల్లోనూ నిరాశ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో చిన్న అవకాశం దొరికినా పార్టీ వీడేందుకు సిద్ధంగా ఉన్నామని కొందరు బహి రంగంగానే చెబుతున్నారని సమాచారం. ఒకప్పుడు బలమైన కేడర్, స్పష్టమైన వ్యూహా లతో ముందుకు సాగిన పార్టీ ఇప్పుడు అయోమయంలో ఉందన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమ వుతోంది. ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందా లంటే కేవలం ప్రచారంతో కాకుండా, స్పష్టమైన దిశానిర్దేశం, నాయకత్వ నిర్ణ యాలు అవసరమన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే సాగు తోంది. ఇదిలా ఉండగా, గత ఎన్నికల సమయంలోనే తాను మళ్లీ పోటీ చేయబోనని నాని ప్రకటించారు. తన సోదరుడి కుమారుడిని రాజకీయ వారసుడిగా సూచించినా, పార్టీ పెద్దల ఆలోచన వేరేలా ఉన్నట్లు తెలుస్తోంది. నానిని నియోజకవర్గ రాజకీయాల నుంచి తప్పించి, పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలన్న అభిప్రాయం ఉన్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. 2029 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తే, ఆయనకు రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి పదవులు దక్కే అవకాశ ముందన్న ప్రచారం కొనసాగుతోంది. ఇందులో ఎంత నిజం ఉందో రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది.

# రైతులకు ఒకే చోట రిటర్నబుల్ ప్లాట్లు

**విజయవాడ - సూర్య వాస్తవం**

రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో భూమిని సమీకరించనున్నారు. ఇప్పటికే ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు అమరావతి కోసం తొలివిడత భూసమీకరణ సమయంలో చేసిన విధంగా కాకుండా.. రెండో విడతలో భూములు ఇచ్చే రైతులకు ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీఆర్డీఏ భావిస్తు న్నట్లు సమాచారం. ఏడు గ్రామాల రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలో సీఆర్డీఏ ఉన్నట్లు తెలిసింది. అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి



చేయనున్నట్లు సమాచారం. ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించ నున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు. అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపులు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి. మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్‌కు ప్రత్యేక మౌలిక సదు పాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులకు కేటాయించడానికి అనుకూలంగా ఉంటా యని సీఆర్డీఏ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు ఒకే చోట భారీ భూమి అవసరమని అధికారులు చెప్తున్నారు. మరోవైపు అభివృద్ధి చేసిన ప్లాట్లను వెంటనే అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. ఒకే లేఅవుట్‌ను అభివృద్ధి చేస్తే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ పథకం అమలు చేయాలి

**- విబి జి రామ్ జీ చట్టం వద్దు**
**- ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ**
**- కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి**



**వేముల- సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వేములలలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు బద్రీనాథ్, పులివెందుల నియో జకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ, ఉపాధ్యక్షులు చంద్రబాబులతో కలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ పథకం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10శాతం మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్, లోకేష్, శ్యామ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాంద్ భాషా కుటుంబాన్ని పరామర్శించిన తూగుట్ల మధు

**- రూ.20 వేల ఆర్థిక సాయం, పిల్లల చదువు బాధ్యత**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని నాలుగో వార్డ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్స్ సమీపంలో నివాసముంటున్న షేక్ చాంద్ బాషా డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూ గుట్ల మధుసూదన్ రెడ్డి మంగళవారం వారి నివాసం వద్దకు వెళ్లి ఆ కుటుంబాని పరామర్శించి, మీకు అన్ని విధాల అండగా ఉంటామని.హామీ ఇచ్చారు. అలాగే చాంద్ బాషా భార్య షేక్ భానుకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు, అలాగే చాందు కుమారుడు పీర్ మహమ్మద్ ని పదో తరగతి వరకు చదివించే బాధ్యత ఆయన తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం అందిస్తామని కూడా వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, బాలుడు, రాజ శేఖర్, జగన్, నాగరాజు, ఓబన్న, నాగలక్ష్మయ్య, నరసింహుడు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకుడు వేల్పుల రాము



**వేముల- సూర్య వాస్తవం :** పులివెందుల షాదిఖానలో వేల్పుల గ్రామానికి చెందిన ముస్లిం సోదరుడు ముబారక్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా వేముల మండల వైసిపి నాయకులు వేల్పుల రాము హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది ఎంతో పవిత్రత కలిగిన బంధమని వారికి వివరిస్తూ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వేల్పుల రాము షాది ఖానాలో పలువురు నాయకులతో కలసి వివాహ వేడుకలలో గడిపారు. ఈ కార్య క్రమంలో ముబారక్ బంధుమిత్రులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం





**కర్నూల్ -సూర్య వాస్తవం :** కోడుమూరు నియోజకవర్గం లో పాలకుర్తి గ్రామంలో కందుల కానుగోలు కేంద్రాన్ని ఎన్‌సిసిఎఫ్, మార్క్‌ఫెడ్ అద్వర్యంలో డిసిఎంఎస్ ద్వారా కందుల కానుగోలు కేంద్రాన్ని ప్రాంభించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డీసీఎంస్ ఛైర్మన్ వై.నాగేశ్వర్ రావు యాదవ్, గౌరవ డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వర్ రావు యాదవ్ మాట్లాడుతూ రైతు సోదరులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అద్వర్యంలో రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంగళవారం కేంద్రం ఏజెన్సి నిసీసిఫ్ ద్వార మార్కుఫెడ్ వారి ద్వార డీసీఎంఎస్ కేంద్రాల ద్వార కందులకు రూ.8వేలు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని కెడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన కానుగోలు కేంద్రంలో రైతులు కందుల అమ్మకం జరపాలని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకొని తమ పంటను కనుకోలు కేంద్రాలలో అమ్మకం జరపాలని చెప్పారు. కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతు కెడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ డి.విష్ణు వర్ధన్ రెడ్డి సహకారంతో రైతుల కోసం ప్రాంభించిన కందుల కానుగోలు కేంద్రంలో రైతు సోదరులు తమ నాన్యమైన పంటను అమ్మకం జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.రాఘవేంద్ర యాదవ్, ఉగాది వేంకటేశ్వర యాదవ్, ఉగాది సీతారాం యాదవ్, మాన్వి విజయ్ కుమార్ యాదవ్, లారీ విజయ్ యాదవ్, యూసఫ్, మల్లికార్జున యాదవ్, కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, కోడుమూరు పట్టణ కన్వీ నరు గంగాదర్ నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

**- జెడ్పీ ఛైర్మన్‌ను కలిసి విన్నవించిన చక్రాయపేట జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి**



**చక్రాయపేట - సూర్య వాస్తవం:** వైయస్సార్ కడప జిల్లా జెడ్పీ చైర్మన్ రామ గోవింద రెడ్డిని గురువారం చక్రాయపేట జెడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చక్రాయపేట మండలంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను ఆయన చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని అనేక గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గి పోవడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యం గా వేసవి కాలం ప్రారంభమవుతున్న తరుణంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతోందని, కొన్ని గ్రామాల్లో మహిళలు, వృద్ధులు, పిల్లలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొందని వివరించారు. ప్రస్తుతం ఉన్న బోర్లు చాలా వరకు ఎండిపోయాయని, కొన్ని బోర్లలో నీటి మట్టం తీవ్రంగా పడిపోయి తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే అవసరమైన గ్రామాల్లో కొత్త బోర్లు మంజూరు చేయాలని, అవసరమైతే అదనపు నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాగునీటి సమస్య వల్ల ప్రజల దైనందిన జీవితం అస్తవ్యస్తమ వుతోందని, రైతులు, పశుపోషకులు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల ప్రతినిధులు నిరంతరం కృషి చేయా ల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన జిల్లా జెడ్పీ చైర్మన్ రామ గోవింద రెడ్డి చక్రాయపేట మండలంలోని తాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన బోర్లు మంజూరు చేసే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వైసీపీ ప్రధాన కార్యదర్శి హృషికేశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ అభిమానులు**




**సింహాద్రిపురం- సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి హృషికేశవ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పులివెందులలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ హృషి కేశవరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు భగవంతుని ఆశీస్సులతో ప్రజాధారణతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వైసిపి నాయకులు పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, గంగరాజు ఇతర వైసిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా హృ షికేశవరెడ్డి మాట్లాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం

**పామిడి -సూర్య వాస్తవం :** పామిడి వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం నిర్వహించారు. ప్రతి భక్తుడు అమ్మవారి విగ్రహానికి క్షిరాభిషేకం చేశారు. అనంతరం లలిత కుంకుమ అర్చన, సహస్ర నామ గావించారు. మహా మంగళ హారతి గావించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కె. నారాయణ మూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్లయ్య, నాగార్జున, శివరంగయ్య, సుధాకర్, మాతృమాండలి గౌరవ అధ్యక్షులు రాజేశ్వరి భక్తులు పాల్గొన్నారు.





## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబిన్ జీకి అభినందనలు

**- సింహాద్రిపురం మండల బీజేపీ నాయకులు**

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** భారతదేశ బిజెపి 12వ నూతన సారధి అధ్యక్షులు ఎన్నికైన నితిన్ నబీజి కి సింహాద్రిపురం మండల అధ్యక్షుడు బిజెపి గజ్జల అమర్నాథ్ రెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి రామాంజనేయులు సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బాలకృష్ణారెడ్డి తదితరులు హా ర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకత్వంలో భారతదేశంలో విశ్వవ్యాప్తం చేయాలి పార్టీ బలోపేతం దిశగా పయనించాలని భారతదేశం అగ్ర గ్రామీ నిలవాలని కోరుకుంటున్నాము జన సంఘం నుండి భారతీయ జనతా పార్టీ 12వ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సింహాద్రిపురం మండల అధ్యక్షుడు బిజెపి గజ్జల అమర్నాథ్ రెడ్డి సీనియర్ నాయకులు తదితరులు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన మఠాధిపతిని సన్మానించిన వైసీపీ ప్రధాన కార్యదర్శి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధి పతి శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వాముల వారిని, వారి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామివారినిని ఘనంగా సన్మానించిన సోమిరెడ్డిపల్లి పంచాయతీ వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి పల్లె గురుమూర్తి వైసీపీ మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు భూమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి, ఇటికల రవి, జగదీష్ పాల్గొన్నారు.

**చదువుల తల్లికి అక్షర నీరాజనం**

**- వసంత పంచమి విశిష్టత**

**పులివెందుల- సూర్య వాస్తవం :** మాఘమాసం పడుతూనే వచ్చే తొలి పండుగ వసంత పంచమి. వసంత ఋతువు ఆరంభంలో వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధనకు శ్రేష్టమైనది. వసంత పంచమి సందర్భంగా ఈ కథనంలో వసంత పంచమి విశిష్టత

**చదువుల తల్లి జన్మదినమే శ్రీ పంచమి**

హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్ల పక్షంలో ఐదో రోజు అయిన పంచమిని వసంత పంచమిగా జరుపుకుంటాం. వసంత పంచమినే శ్రీ పంచమి అని కూడా అంటారు. పురాణాల ప్రకారం సరస్వతీ దేవి జన్మించిన రోజునే మనం శ్రీ పంచమిగా జరుపుకుంటాం.

**వసంత పంచమి విశిష్టత**

సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి 23 జనవరి 2026 శుక్రవారం వసంత ఋతువు ఆరంభమున శ్రీకృష్ణ భగవానుడు రాధారాణి మరియు గోపికలతో "వసంత రసలీల" నిర్వహించే శుభ



దినం.

వ్రజ భూమిలో ఈరోజునుంచి హోలీ ఉత్సవాలు ప్రారంభమౌతాయి.

**పేర్లు వేరైనా పండుగ ఒక్కటే!**

వసంత పంచమి రోజును దేశంలోని అనేక ప్రాంతాలలో వాగీశ్వరి జయంతి, రతి కామ మహోత్సవం, వసంతోత్సవం ఇలా రకరకాల పేర్లతో అనేక ఉత్సవాలను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.

**సరస్వతి దేవికి అక్షర నీరాజనం**

సరస్వతీ దేవి ఆశీస్సులు పరిపూర్ణంగా లభించాలంటే అమ్మవారిని 'సరస్వతి నమస్తుభ్యం వరదే కామ రూపిణి' అనే ప్రార్ధన శ్లోకాలతో పాటు సరస్వతి అష్టోత్తర శతనామాలతో గాని, సహస్రనామాలతో గాని అర్చించాలి.

**అక్షరాభ్యాసం**

శ్రీ పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యావంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వసంత పంచమి పూజా విధానం**

వసంత పంచమి రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి శుచియై సరస్వతీదేవి పటాన్ని గంధం, కుంకుమలతో అలంకరించాలి. ఈ రోజున సరస్వతీ దేవిని పసుపు రంగు పూలతో అష్టోత్తర శతనామాలతో అర్చించాలి. అలాగే పసుపు రంగు వస్త్రం, పసుపు రంగులో ఉండే ప్రసాదాలను అమ్మవారికి సమర్పించాలి. అలాగే ఈ రోజు సరస్వతి ఉపాసన చేసేవారు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగులోని ఆహారాన్ని తినడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. ఈ రోజు అమ్మవారికి ఇష్టమైన కుంకుమ పువ్వు కలిపిన పాయసాన్ని నివేదించాలి.

**ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం**







**పులివెందుల - సూర్య వాస్తవం:** ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆస్థాన పండితులచే ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉదయాస్తమాన గణపతి పూజ, ఆత్మార్పణ దినోత్సవ పూజలు ప్రారంభించారు. అనంతరం గోపూజ నిర్వహించి మహిళల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, నారాయణ హోమం, లలిత సహస్రనామం, వాసవి మాత సామూహిక కుంకు మార్చనలు మొదలగు విశేష పూజలతో ఆర్యవైశ్యులు అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్త జనానికి అన్నప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**భక్తీ శ్రద్ధలతో**

**వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం**

**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె పట్టణంలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం భక్తీ శ్రద్ధలతో నిర్వహించా మని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆలయంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయాన్నే శ్రీ వాసవి మాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు.వేద మంత్రోచ్చరణతో చండీహోమం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కన్యకలకు మంగళ స్నానాలు చేయించి తాంబూలాలూ అందజేశారు. అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఒడిబియ్యం పెట్టారు. అలాగే అగ్నిగుండంలో నడిచి తమ భక్తిని చాటుకున్నారు. వారు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అహింసను పాటిస్తూ,తన గౌరవాన్ని కాపాడుకోవ డానికి, తన 102 గోత్రాలకు చెందిన వారితో కలిసి అగ్నిలో ప్రవేశించి, తన







భౌతిక దేహాన్ని విడిచిపెట్టిందనున్నారు.వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవి మాతా త్యాగానికి, శాంతి, అహింస, స్త్రీ గౌరవానికి ప్రతీకగా జరుపు కుంటారన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మిట్టా మోహన్ రావు, అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణమండపం, అవోపా, తదితర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**హాసన్ దాదా ఉరుసు ఉత్సవాలకు**

**సుగవాసి ప్రసాద్ బాబుకు ఆహ్వానం**



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణంలోని యూసుఫ్ షా ఖాదరి నగర్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ హాసన్ దాదా షావలి సాహెబ్ బాబా గార్ల దర్గాలో ఈనెల 30 గంధం, 31న ఉరుసు ఉత్సవాలకు దర్గా కమిటీ వారు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మంగళ వారం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో కలుసుకుని కార్యక్రమానికి హాజరుకావాలని అహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉరుసులు, జాతరలు మన ప్రాంతంలో నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తాయ న్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు.

**పశువులకు నట్టల నివారణ**

**మందులు తప్పకుండా తాగించాలి**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** పశువులకు మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా తాగించాలని పశువైద్యాధికారి మహేష్ పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలలో భాగంగా సోమవారం అనంతపురం పంచాయతీలోని గుడ్లవారి పల్లెలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఆశ్రమం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు కులాల షెడ్యూలు తెగల దారిద్ర రేఖ దిగువనున్న పేద పశు పోషణ పశువులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు అనుసంధానంతో 90% రాయితీపై రెండు నాలుగు ఆరు పశువుల షెడ్లు నిర్మాణం 70 శాతం రాయితీతో నిర్మించుకోవచ్చు అన్నారు. పశు బీమా పథకం పశువులు మరణిస్తే 30 వేల రూపాయలు నాటుపశువు మరణిస్తే 15 వేల రూపాయలు పశు బీమా ప్రభుత్వము చెల్లిస్తుందన్నారు.ఇవన్నీ పశువు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**22, 23 తేదీల్లో**

**విభిన్న ప్రతిభావంతులకు పోటీలు**

**అనంతపురం- సూర్య వాస్తవం:** అనంతపురం జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వేదికగా ఈ నెల 22, 23 తేదీల్లో విభిన్న ప్రతిభావంతులకు ఆర్ట్, కల్చర్ అంశాల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వ హించనున్నట్లు సమగ్రశిక్ష అదనపు సమన్వయకర్త టి. శైలజ మంగళవారం తెలిపారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు జూనియర్ విభాగం, తొమ్మిది నుంచి 12వ తరగతి వరకు సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**రైలు పట్టాలపై యువకుడి మృతదేహం**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం-ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ల మార్గమధ్యంలో రైలు పట్టాలపై ఓ గుర్తు తెలియని యువకుడి (30) మృతదేహాన్ని మంగళవారం గుర్తించినట్లు రైల్వే ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. నలుపు టీషర్ట్, నీలం రంగు లోయర్ ధరించి ఉండగా, మెడలక్ష సిల్వర్ చైన్, దానిపై వినాయకుడి బొమ్మ ఉన్నట్లు వివరించారు. తమకు సమాచారం అందిన వెంటనే సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సెల్: 9247575613 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

**ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన డీఈవో**

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు.మండల కేంద్రంలోని నరసన్నపల్లె ప్రాథమిక పాఠశాలను మంగళవారం పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించి డొక్కా సీతమ్మ భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి**

**అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ**





**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి, పాలరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ప్రత్యేక స్వాగతం పలికి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన మఠాధిపతి శ్రీ వెంకటాద్రి స్వామి వారి నీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో వెంట తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, పాలరామిరెడ్డి, శ్రీ దత్తాత్రేయ స్వామి, పరిపూర్ణాచారి, ఆకుల శివ ఉన్నారు.

**పారిశుధ్యానికి ప్రాధాన్యత**

**మున్సిపల్ కౌన్సిలర్లు దాము, జాకీర్**



**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డులలో మురుగు కాలువలను శుభ్రపరచి పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్లు దాము, జాకీర్‌లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు కాలువలలో మట్టి, చెత్త పేరుకుపోవడంతో వాటిని శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. దోమల బెడద ఎక్కువవుతోందని ప్రజల నుంచి వినతులు వచ్చాయని దీంతో స్పందించి ఆగమేఘాల మీద మున్సిపల్ నిధులతో మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## 23, 24, 25 తేదీలలో

# "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా"

### - ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కడప బ్యూరో - సూర్య వాస్తవం :** జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం వైయస్ ఆర్ కడప జిల్లా సికె దిన్నె మండలం కొప్పర్తి పారిశ్రామిక వాడలో జనవరి 23, 24, 25 వ తేదీలలో నిర్వహించే ఇస్తేమా కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలతో కలిసి అధికారులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమంను మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగగా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించా రని, ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ స్థానిక శాసనసభ్యులు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారనన్నారు. ప్రభుత్వం అన్ని విభాగాల ద్వారా అవసరమైన వసతులు, త్రాగునీరు, రోడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేసిందని.100 పడకల ఆసుపత్రి, 350 మంది పారిశుధ్య కార్మికులు, బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని, మైనార్టీలను గౌరవించే కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్రా, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్య క్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్, ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహక రించాలనన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఇస్తేమా కార్యక్రమ నిర్వహణకు ఇది వరకే తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ అంగీ కరించిన ప్రణాళికను అనుసరించి వివిధ రకాల పనులను చేపట్టడం జరిగిందని, ఈ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మిగిలిన పనులను బుధవారంలోపు పూర్తి దశకు చేరుకునే స్థితిలో ఉన్నాయన్నారు ముఖ్యంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు పనులు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా, ట్రాన్స్?కో ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కమిటీకి సహకారంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 తాత్కాలిక ఆసుపత్రులు, 4 అంబులెన్సులు ఏర్పాటు చేసి,డాక్టర్లు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు.అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణతో పాటు భద్రత కోసం సీసీ కెమెరా లను కూడా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... ఇస్తేమా కార్యక్రమ నిర్వాహకులతో పోలీస్ శాఖ సమన్వ యంతో సెక్యూరిటీ, సేఫ్టీ ప్లాన్‌ను రూపొం దించడం జరి గింది. ఇందులో ట్రాఫిక్ సెక్టార్ నుంచి రూట్ క్లియరెన్స్ వరకు సెక్టర్ వారీగా విభజించి ప్రణాళిక అమలు చేయబడు తుందన్నారు.. సమావేశం నిర్వహించే ప్రాంతాన్ని భద్రత, సురక్షిత దృష్టి కోణంతో నిర్వహించ డంతో పాటు, పార్కింగ్ స్థలాలను కూడా పూర్తిగా ఎంపిక చేయడం జరిగిందని, అదే విధంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అమలు చేస్తామని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో ట్రాన్స్‌కో, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ డిపార్ట్?మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంటారని తెలిపారు.

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఇస్తేమా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని, ఈ కార్యక్రమ నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి ఆవం చానీయ సంగటనలు జరగ కుండా ఎవరికి అంత రాయం జరగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తు న్నామన్నారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో కమిటి ఏర్పాటు చేశారని, నేను కూడా అందుబాటులో ఉంటాము అని, ముఖ్యమంత్రి తరపున నుండి మాకు ఆదేశాలు అందాయన్నారు. ఈ కార్యక్రమాన్ని మా కమలాపురం నియోజక వర్గం లో ఏర్పాటు చేసిన కమిటి వాళ్ళ అందరికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమీక్షలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఐర్విన్, ఏపిఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్ర శేఖర్, నాయకులు బిటెక్ రవి, అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అరిటి తోటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మండలం బేసినేపల్లి గ్రమంలో రైతు చంద్రశేఖర్ రెడ్డి అరటి తోటను గుర్తు తెలియని దుండగలు నిప్పుపెట్టడంతో 3ఎకరాలు అరిటి తోటను నష్టం జరిగిన విషయం తెలుసుకున్న వైసీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త, మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి రైతు అరటి తోటకు వెళ్లి తోటను పరిశీంచటం జరిగింది. అనంతరం మా ట్లాడుతూ పంట నష్టపోయిన రైతు చంద్రశేఖర్ రెడ్డికి వైఎస్సార్సీపీ తరుపున వై.వెంకటరామి రెడ్డి పరామర్శించి, భరోసా కల్పించారు. అరిటి రైతు చంద్రశేఖర్ రెడ్డి నష్టపోయిన పంట కు ప్రభుత్వం ఆదుకోవాలని,అరిటి తోటకు నిప్పు పట్టిన దుండగలను పోలీస్ అధికారులు వెంటనే గుర్తించి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని అదేవిదంగా ఇలాంటి పరిణామాలు పునవృతం కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువనేత సీబీ.మంజునాథ్ రెడ్డి బాసినేపల్లి నాయకులు తిమ్మా రెడ్డి, బాలహనుమంత్, శివరంగనాయకులు, జంగిలిరంగ నాయకులు, బి.సంజీవ, నాగరాజు, శివుడు, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వి.రామంజినే యులు, చంద్రశేఖర్ రెడ్డి, సాయిరెడ్డి, గుత్తి పట్టణ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటి సి ప్రవీణ్ కుమార్ యాదవ్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మల్లయ్య యాదవ్, జిల్లా నాయకులు సుభాష్ రెడ్డి,ప్రసాద్ యాదవ్, రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు యాదవ్, వైఎస్సార్సీపీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు ఎండిఆర్ ఖలీల్, గుత్తి పంచాయతీ రాజ్ విభాగంని యోజకవర్గం అధ్యక్షులు తిక్కస్వామి, యూత్ వింగ్ నియోజకవర్గం అ ధ్యక్షులు అబ్దుల్ బాసీత్,బేడల వెం కటరాముడు, రంగస్వామి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రామసుబ్బా రెడ్డి, రామరంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వరదరాజులు, నరేష్, హమాలీ రామంజి, మార్తాడు ఆన్సర్, రమేష్ రెడ్డి, గుత్తి మండల వైస్ ప్రెసిడెంట్ నెమతబాద్ రఘు నాథరెడ్డి యువ నాయకుడు షఫీ సీనియర్ నాయకులు బళ్లారి హరినాథ్ రెడ్డి, ఎల్ ఐసీ హరినాథ్ రెడ్డి, తపేలమురళీ, బ్రహ్మేంద్రకుమార్, గోపిరెడ్డి, దాదాపిరా, దేవీంద్ర, మనోజ్ రెడ్డి, అనగాని దొడ్డిఓబులయ్య, యాదవ్ శివయ్య, బ్రాహ్మణపల్లి రవికుమార్, పెద్దన్న రామంజల్ రెడ్డి, తురకపల్లి హనుమంత రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి రెడ్డి, ఓబుళాపురం భాస్కర్ రెడ్డి, సులేమన్ తదితరులు పాల్గొన్నారు.



## మదీనాపురంలో అభివృద్ధి బాట

### - సీసీ రోడ్డును ప్రారంభించిన టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్థానిక పట్టణంలోని మదీనాపురం వార్డులో స్థానిక ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన రోడ్డును మదీనాపురం ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. వార్డుల్లోని ప్రతి వీధిలోనూ కనీస వసతులు కల్పించే వరకు విశ్రమించబోమని ఆయన హామీ ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణంతో మదీనాపురం వాసులకు కడప-పులివెందుల ప్రధాన రహదారికి వెళ్లే మార్గం సుగమమైందని కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి మండల టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర, మహమ్మద్, చంద్రశేఖర్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, డక్కా రమేష్, గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరటి తోటలో అగ్నిప్రమాదం



**పులివెందుల రూరల్ క్రైమ్ - సూర్య వాస్తవం:** పులివెందుల మండలం ఈ. కొత్తపల్లి పంచాయతీ లోని మోట్నుతలపల్లి గ్రామంలో అరటి తోట అగ్నికి ఆహుతైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మోట్నూతలపల్లి గ్రామానికి చెందిన తలుపుల రామచంద్రుడు, భీమ్లా నాయక్ సంబంధించిన తోటలో మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంఘటనలో సుమారు ఐదు ఎకరాల తోటలో దాదాపు 8,000 చెట్లు దగ్ధం కాగా దాదాపు 8 లక్షల రూపాయలు నష్టపోయామని, పండించిన పంట చేతికి అంది వచ్చిన వేళ ప్రమాదం సంభవించడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ అన్ని విధాల నష్టపోయామని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా కొనసాగుతున్న భాగవత పఠనం





**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాతిరెడ్డి పల్లి శ్రీ కోదండరామాలయంలో మంగళవారం 2వ రోజు భక్తిశ్రద్ధలతో విజయ వంతంగా కొనసాగు తున్న భాగవత పఠనం దంతలపల్లి భాగవత భక్త సమాజం నిర్వహణలో దాతల సహకారాలతో దిగ్విజయం వంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ఆలయంలో రాములవారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భాగవత పండితులచే సోమవారం రెండవ రోజు భాగవత పఠనం కార్యక్రమాలను చదివి వినిపిస్తూ వాటి పరమార్ధ అర్థాలను తెలిపారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భాగవత పఠనం తిలకించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాగవత పండితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభయాత్రకు భక్తులందరికీ భోజనం ఏర్పాట్లు

### - కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి



**కడప - సూర్య వాస్తవం :** నేడు ఉదయం జరగబోయే శ్రీరామ శోభయాత్రకు భక్తులందరికి దాదాపు రూ.10వేల మందికి భోజన ఏర్పాట్ల కోసం 8 లక్షల రూపాయలు మిగతా ఎంతైనా నేనే భరిస్తాను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోమని శ్రీరామ కమిటీ వారికి సూచించిన కడప పార్లమెంట్ సభ్యులు వైస్ అవినాష్ రెడ్డి కడప పార్లమెంట్ సభ్యునిగా ప్రతి కులాన్ని ప్రతి మతాన్ని గౌరవిస్తూ వారి మనోభావాలను వారి అవసరాలను గుర్తిస్తూ తన జిల్లా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు వారి అవసరాలను గుర్తెరిగి ఎప్పటికి అప్పుడు అన్నీ మతాలవారికి తనకు శక్తి ఉన్న మేరకు సహాయ సహకారాలు అందిస్తాము అన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు

### - జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 9-1-2026 నుంచి 18-1-2026 వరకు ప్రైవేటు బస్సులలో అధిక చార్జీల వసూలుపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ ప్రత్యేక డ్రైవ్?ను అధికారులు సమర్థవంతంగా చేపట్టి, అధిక టికెట్ చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసి రూ.4,10,000 జరిమానా విధించినట్లుగా పేర్కొన్నారు. అనుమతి లేకుండా నడపడం, పన్నులు చెల్లించక పోవడం, డాజ్లింగ్ లైట్లు వాడటం తదితర ఉల్లంఘనలపై మరో 15 కేసులు నమోదు చేసి రూ.32,350 జరిమానా విధించారని, ప్రయాణికుల నుంచి అందిన అధిక చార్జీల ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని, బస్సు యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని, అసాధారణంగా టికెట్ చార్జీలు వసూలు చేసిన ట్రావెల్స్?పై తనిఖీల సమయంలో చలాన్లు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా బస్సుల్లో టికెట్ చార్జీలు ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రయాణికుల భద్రతను కూడా రవాణా శాఖ అధికారులు బస్సుల యాజమాన్యం వారికి అవగాహన కల్పించడం జరిగింద న్నారు. ఇకపై ఎవరైనా చట్ట విరుద్ధంగా అధిక టికెట్ చార్జీలు వసూలు చేస్తే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ అధికారి పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**తొండూరు క్రైమ్ - సూర్య వాస్తవం:** తొండూరు మండలం బోర్డువారిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ చైతన్య, శివ మనోహర్ సోమవారం సాయంత్రం పల్సర్ బైక్ మీద వెళుతూ జెసిపి తగిలి ఒక వ్యక్తికి మోకాలికి పెద్ద రక్తగాయమై మరో వ్యక్తికి చిన్న చిన్న గాయాలు జరిగిన ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే పల్సర్ బైక్ పై లక్ష్మీ చైతన్య మనోహర్లు మల్లెల గ్రామం నుండి బోర్డు వారి పల్లె గ్రామానికి వెళుతూ మార్గమధ్యంలో మల్లెల టు కోరవాణి పల్లె మధ్య అటుగా వెళుతున్న జెసిపి వాహనం పల్సర్ బైక్ కు తగిలి లక్ష్మీనారాయణకు మోకాలికి పెద్ద గాయమై, మనోహరకు చిన్నచిన్న గాయాల ప్రమాదం నెలకుంది. స్థానికులు ప్రమాదని గమనించి 108 వాహనం ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య చికిత్సలకు తరలించారు. అనంతరం పోలీసులు సమాచారం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద విషయాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

# రూ.50 కోట్లతో గ్రామీణ ఆలయాలకు ప్రతిపాదన

- నియోజక వర్గంలో 11 కోట్లతో 22 ఆలయాలు నిర్మాణం
- అనంతపురం గంగమ్మ జాతరలో పార్వేట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చిన్న చిన్న ఆలయాలు పూర్తి చేసేందుకు 50 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపించామని అలాగే రాయచోటి నియోజకవర్గంలో ప్రస్తుతం 11 కోట్ల రూపాయలతో 22 ఆలయాలు నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నార మంగళవారం స్థానిక అనంతపురం గంగమ్మ జాతరలో పార్వేట తిరుణాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతి ఆలయంలో పనిచేస్తున్న అర్చకునికి ధూపదీప నైవేద్యానికి పదివేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. అనంతపురం గంగమ్మ తల్లి కృప వల్ల నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉన్నారని ఆయన అన్నారు. గంగమ్మ జాతర ఆలయ అభివృద్ధి కోసం నాలుగు కోట్ల రూపాయలతో గర్భగుడి ,మహా మండపం ,12 విశ్రాంతి గదులు, రాజగోపురం, రెండేళ్లలోపు పూర్తి చేస్తామన్నారు. దాతలు 10 శాతం నిధులు అందిస్తే ప్రభుత్వం 10 లక్షలు నుండి 10 కోట్ల వరకు నిధులు అందిస్తుంద న్నారు. నియోజకవర్గంలోని వీరభద్ర ఆలయం నల్ల గంగమ్మ ఆలయం అమ్మవారి పుట్టినిల్లు అయిన పుట్టినిల్లు అయిన చాగలగొట్టపల్లి ఆలయాలకు మాస్టర్ ప్లాన్ వేసి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. 2 కోట్ల రూపాయలతో నల్ల గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు

**జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

ఫిబ్రవరి 16 17 తేదీలలో జరగబోవు అనంతపురం గంగమ్మ జాతరకు అన్ని వసతులు కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా రెవిన్యూ పోలీసు పంచాయతి రాజ్ అధికారులతో సమావేశపరిచి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరుగుదొడ్లు వాహనాల పార్కింగ్ అన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆదిమూలం రామచంద్ర కుటుంబ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ బీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఏం డి షపినాయక్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, గాజుల ఖాదర్బాషా, సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ధర్మారెడ్డి, ఆదిమూలం రెడ్డి శేఖర్, ఆలయ ఈవో శ్రీనివాసులు, తహశీల్దార్ క్రాంతి కుమార్ ఎంపీడీవో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి, సిఐలు, ఎస్సైలు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- అవినీతికి చోటు ఉండకూడదు
- శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం
- పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేయాలి
- జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్



**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం :** శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు పని చేయాలని పోలీసు శాఖకు చెడ్డ పేరు తెచ్చే వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. కదిరి సబ్ డివిజన్ పరిధిలోని తలుపుల, ఎన్.పి.కుంట, తనకల్లు పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, కేసుల పురోగతిపై సమగ్రంగా డిఎస్పిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిజిస్టర్లు, కేసు రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని ఎస్పీ పరిశీలించి, సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తలుపుల, ఎన్.పి.కుంట, తనకల్లు మండలాలలో నేరాల పరిస్థితిని సమీక్షించారు. ప్రతి కేసు దర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కేసులలో ఆలస్యం లేకుండా త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని, చిన్న విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి సిబ్బంది బాధ్యతగా పని చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలను నివారించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. గ్రామసభల ద్వారా మహిళా నేరాలు, సైబర్ మోసాలు, శక్తి యాప్ వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పేకాట, మట్కా,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవినీతి వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వకూడదని, విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు. ఎవరి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలతో ఎల్లప్పుడూ సమన్వయం కొనసాగించాలని, "ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం, పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. తనిఖీ అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వాహణలో క్రమశిక్షణ, నిబద్ధత ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని, సిబ్బంది సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, సీఐ నాగేంద్ర, ఎస్ఐలు చెన్నయ్య, సుమతి, కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సహకారం

- మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** మండలంలోని చింతలమడుగు పల్లెలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సహకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు సేవాభావంతో సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు మాట్లాడుతూ అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూత నివ్వడమే మానవతా సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలో సేవాభావం పెంపొం దించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ, డైరెక్టర్ సభ్యులు కొప్పల గంగయ్య, అడ్వైజరీ సభ్యులు రంగయ్య, కో–చైర్మన్ పోతిరెడ్డి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మానవతా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆ గ్రామస్తులు అభినందించారు.




# జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభంజనం

- గగన కృష్ణకు స్వర్ణం, తేజస్వికి కాంస

**పామిడి –సూర్య వాస్తవం :** దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన 39వ జాతీయ సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్–2026లో అనంతపురం క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జనవరి 13 నుండి 15 వరకు తల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. విజేతల వివరాలు: గగన కృష్ణరాజులు 18 కిలోల విభాగంలో బంగారు పతకం (స్వర్ణం) సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. తేజస్వి 26 కిలోల విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ రామాంజినేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, మన క్రీడాకారులు అత్యంత కఠినమైన సవాళ్లను ఎదుర్కొని పతకాలు సాధించడం విశేషమని కొనియాడారు. వారి క్రమశిక్షణ, అద్భుతమైన నైపుణ్యమే ఈ విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు. వీరి విజయంపై ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. సరైన శిక్షణ, పట్టుదలతోనే జాతీయ స్థాయిలో ఈ విజయం సాధ్యమైందని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తులసీరామ్, శాంతరాజ్, రాజేష్ , క్రీడాకారుల తల్లిదండ్రులు, శిక్షకులు తెలిపారు.

# సఖి సురక్ష కార్యక్రమాలను మెప్మా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

- ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు



**పులివెందుల – సూర్య వాస్తవం:** నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో నిర్వహించు సఖి సురక్ష కార్యక్రమాలను మెప్మా సభ్యులు సద్వినియోగ పరచుకోవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెప్మాలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి 21.01.2026 వ తేదీన పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని"నగరిగుట్ట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్", "భాకరాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్"మరియు సంఘము కార్యాలయము నందు మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా"సఖి సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహిండం జరుగుతుందని, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితముగా 3 రకముల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు మరియు 16 రకముల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని కావున ఈ సఖి సురక్ష పథకం ద్వారా 25 సం. పై బడిన మహిళలకు వైద్య పరీక్షలు,ఆధునిక యంత్ర సామగ్రితో,ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫార్సులు మరియు సేవలు, ప్రభుత్వ–ప్రైవేటు ఆసుపత్రులతో అనుసందానం చేస్తారని,దీర్ఘకాలిక వ్యాధులు రక్త పోటు,మధుమేహం, థైరాడ్, కొలెస్ట్రాల్,గుండె జబ్బుల పరీక్షలు చేస్తారని పోషకాహార లోపాలు (రక్త హీనత, విటమిన్ లోపం, ప్రోటీన్ లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము, గర్భాశయం,నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు) మానసిక ఆరోగ్యం(డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, కౌన్సిలింగ్ అవసరాలు) ల గురించి తెలియజేయడం జరుగుతుందని అలాగే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు,5 లక్షల వరకు ఆరోగ్య భీమ కవరేజ్, రిఫరల్ సౌకర్యం అవసరమైనప్పుడు ఆసుపత్రులకు సిఫార్సులు, టెలీ కన్సల్టేషన్ సేవలు – ఏడాదికి కనీసం 4 సార్లు సదుపాయం కల్పిస్తారని తెలియజేశారు.

# రోడ్డు నియమాలు పాటించండి సురక్షిత ప్రయాణం చేయండి

- సీఐ నిరంజన్ రెడ్డి



**కదిరి – సూర్య వాస్తవం :** వాహన చోదకులు రోడ్డు నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని కదిరి రూరల్ అప్గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం కదిరి మండలం గట్లు వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కదిరి– హిందూపురం రహదారిపై వచ్చి వెళ్లే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆపి రికార్డులను పరిశీలించారు. అనంతరం వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి వాహన చోదకులు తప్పకుండా నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించి మోటారు వాహన తనిఖీ అధికారుల ద్వారా కూడా అవగాహన కల్పిస్తోందని పేర్కొన్నారు. కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ వేసుకోవాలని అన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే సీట్ బెల్ట్ వేసుకున్నప్పుడు ఆ ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేసి ప్రజల్లో అవగాహన కల్పిస్తోందని పేర్కొన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తమ కుటుంబ సభ్యులను కూడా దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అందువల్ల వాహనాలను జాగ్రత్తగా నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలతో పాటు వాహన చట్టాలకు సంబంధించిన వివరాలను కూడా క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ తనిఖీలలో సీఐతో పాటు సిబ్బంది రాజశేఖర్ లోకేష్ ఉన్నారు.

# ప్రత్యేక జిల్లా కోసం కొనసాగుతున్న దీక్షలు




**రాయచోటి – సూర్య వాస్తవం:** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు నేటితో 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు షాహీ జామియా మసీద్ కమిటీ మాజీ కార్యదర్శి అత్తార్ అజీజుర్ రెహమాన్ తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి జిల్లా కేంద్రం ఇతర ప్రాంతానికి తరలి వెళ్లడంతో అభివృద్ధి పూర్తిగా దెబ్బతినిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మండల కేంద్రంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. జరుగుతోందని అన్నారు. గత 14 రోజులుగా ప్రత్యేక జిల్లా కోరుతూ దీక్షలు చేపట్టిన ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ సంధించి తమ న్యాయమైన నిర్ణయాన్ని అంగీకరించి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధ్యక్షులు పాల్గొన్నారు.

# సీమ ద్రోహులు.. వైకాపా నేతల

# రాజకీయ భూస్థాపితం చేద్దాం

**- 2029 నాటికి జీడిపల్లికి కృష్ణా జలాలు తీసుకొస్తాం**
**- కళ్యాణదుర్గం రైతు సమావేశంలో ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులు**





**రాయదుర్గం - సూర్య వాస్తవం:** ఐదేళ్ల వైకాపా పాలనలో ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఆ పార్టీ నాయకులు సీమకు తీరని ద్రోహం చేశారని ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, సురేంద్ర బాబులు ఘాటుగా విమర్శించారు. కళ్యాణదుర్గంలోని సురేంద్రబాబు ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ రైతుల సమావేశంలో వారు మాట్లాడారు. జీడిపల్లి నుండి కృష్ణా జలాలను భైరవని తిప్ప ప్రాజెక్టుకు తరలించే పనుల పురోగతిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, సురేంద్రబాబులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒంటిమిట్ట, గంగవరం, బోబ్బర్లపల్లి తదితర ప్రాంతాల్లో కాలువ నిర్మాణం పనులను సందర్శించారు. పనులు వేగ వంతంగా జరుగుతున్నాయని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ప్రాజెక్టు మంజూరు కోసం తాను పడ్డ శ్రమను కాలవ శ్రీనివాసులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రాజెక్టు ప్రతిపాదనలను నిపుణులు తిరస్కరించినప్పటికీ ముఖ్యమంత్రితో తనకున్న వ్యక్తిగత పరిచయం, చనువుతో పలుమార్లు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఎడారిగా మారిపోతున్న ఈ ప్రాంత ప్రజల స్థితిగతులను, వలసల గురించి వివరించానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో పెద్ద మనసుతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయించారన్నారు. స్థానిక పరిస్థితులు, రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను వారికి వివరించి ఈ ప్రాజెక్టు అమలకు కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2018లో ఈ ప్రాజెక్టు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ సంస్థ ఈ పనులను దక్కించుకుందన్నారు. 2019 ఎన్నికల ముందు వరకు దాదాపు 30శాతం పనులు పూర్తి చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పనులను పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి జగన్ రాయదుర్గం, కళ్యాణదుర్గంలో రైతు సమావేశాలు ఏర్పాటు చేసి తప్పుడు హామీలతో రైతులను మోసగించారన్నారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు పురోగతి గురించి ఆ పార్టీ నాయకులు నోరెత్తకుండా రాయలసీమ రైతులకు తీరని ద్రోహం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం నేడు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తుంటే ఓర్వలేని సీమ ద్రోహులు రాజకీయ విమర్శలు చేస్తుండటం శోచనీయమ న్నాడు. ఇలాంటి నాయకులను రాజకీయ భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజల అదృష్టం కొద్ది 2018లో ఈ పనులు చేపట్టిన ఎస్సార్ కన్స్ట్రక్షన్ అధినేత సురేంద్రబాబు 2024లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఎంపిక కావడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు రైతుల ఇబ్బందులు తెలిసిన ఆయన ఈ పనులను ధైర్యంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఈ ప్రాంతం కోసం ఆయన అభివృద్ధి యజ్ఞం చేస్తున్నానన్నారు. వాస్తవంగా చెప్పాలంటే ఈ పనులు చేయడం వల్ల ఆ సంస్థకు నష్టమే వస్తుందని తాను భావిస్తున్నానన్నారు. రైతుల కోసం, ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఆయన పనులు చేస్తూ వస్తున్నారన్నారు.

కూటమి ప్రభుత్వంపై వైకాపా చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టడం కంటే... అభివృద్ధి వైపు దృష్టి పెట్టడమేమేలన్న ఉద్దేశంతో తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. కాల్వ శ్రీనివాసులు రాష్ట్ర జిల్లా ప్రజానీకం కోసం నిత్యం పరితపించే వ్యక్తన్నారు. బి టి పి పనులు చేసే అవకాశం తనకు వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆ విధంగానైనా ఈ ప్రాంత ప్రజల ఋణం తీర్చుకునే అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటానన్నారు. కుందుర్పి మండలం జంబుగుంపులలో కొత్త రిజర్వాయర్ నిర్మిస్తే కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకార అందించాలని విన్నవించారు. పరస్పర సహకారంతో ఈ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటర్లు ఓటు వేసే దిశగా ప్రజలను మెప్పిద్దామన్నారు. ఈ ప్రాంత రైతులు మంచి పంటలు పండిస్తూ కష్టజీవులుగా రాణిస్తున్నారు. తను కూడా ఒక వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వాడిని తెలిపారు రైతుల పడుతున్న ఇబ్బందులు, బాధకాలు తనకు తెలుసు అన్నారు. కష్ట సమయంలో సాటి మనిషికి సహాయ పడాలనేది అలవాటుగా మార్చుకున్నానన్నారు. అదేవిధంగా మరికొందరు చూసి ఇతరులకు సహాయపడగలిగితే మరికొందరికి ప్రయోజనం చేకూర్చినట్లు అవుతుందన్నారు. పనుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ శ్రీనివాసులు సహకారం మరవలేనిదన్నారు.

### ఆరు నెలల్లో కాలువ నిర్మాణం పూర్తి

జీడిపల్లి భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. సమావేశానంతరం నిర్మాణ పనులను ఎమ్మెల్యే సురేంద్రబాబు తో కలిసి సందర్శిస్తూ బొబ్బర్లపల్లి వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఓ శని గ్రహముల ఈ ప్రాంతాన్ని నాశనం చేశారన్నారు. జగన్ ఏమాత్రం పట్టించుకోకపోయినా ఈ ప్రాంతానికి చెందిన ఆ పార్టీ నాయకులు ఐదేళ్లపాటు మూగనోము వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో తిరిగి చంద్రబాబు ప్రభుత్వం వచ్చాకే సాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జీడిపల్లిబి బీటీపీ కాలువ నిర్మాణం కోసం 60 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 50% పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో ఆరు నెలల్లో కాలువ నిర్మాణం పూర్తీ కావస్తుందని పేర్కొన్నారు. రోజుకు 25 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తవిపోస్తున్నట్లు తెలిపారు. రాత్రిం బవళ్లు ఎస్సార్ కన్స్ట్రక్షన్ అధినేత, ఎమ్మెల్యే సురేంద్రబాబు శ్రమిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజల కోసం ఆయన ధైర్యంగా పనులను ముందుకు తీసుకెళుతున్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఆయన సంకల్పం తో పనులు వేగవంతం అన్యాయం అన్నారు. ఆయనే ఈ పని కాంట్రాక్టర్ కూడా కావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గంనికి ఇది జీవనాటిగా మారుతుంది అన్నారు. చంద్రబాబు నాయుడు పేరును తరతరాలు గుర్తించుకునేలా ఈ ప్రాజెక్టు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర, బిటిపి ప్రాజెక్ట్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ సుబహాన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి కంబదూరు రామాంజనేయులు, గుమ్మగట్ట, డి హీరేహల్ రాయదుర్గం మండలాల కన్వీనర్లు సన్నన్న, మోహన్ రెడ్డి, హనుమంతు, పట్టణ కన్వీనర్ బండి కృష్ణమూర్తి, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు, డీకే రామాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పట్టు వస్త్రాల సమర్పించిన మాజీ ఎంపీ



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక అభిషేక, అర్చనలు చేసి నెలవల సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే త్వరలో ప్రారంభం కానున్న పోలవరం ప్రాజెక్టుకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరును పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెసల జయరాజ గోపాల్, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి కామర్లపూడి (సురేష్) సుబ్రహ్మణ్యం, గాదంశెట్టి భాస్కర్, గాదంశెట్టి నాగరాజు తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ విదియ నాడు రాష్ట్ర పండుగగా నిర్వహించే శ్రీ వాసవి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యాపు వెంకట సురేష్ బాబు ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సాంబ శివారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పూజ శివయ్య యాదవ్, సురేంద్ర, మస్తాన్ ఉత్సవ కార్యక్రమానికి వచ్చిన నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్, కోశాధికారి దిగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షుడు యాదల వెంకటసుబ్బయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు ముచ్చర్ల పద్మజ, కమిటీ సభ్యులు, మాజీ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఫలితాధారిత విధానంతో విద్యా ప్రమాణాల మెరుగుదల

**- డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**
**- ఆర్కేవ్యాలీలో ఓబిఇ వర్క్ షాప్ విజయవంతం**

**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఫలితాధారిత విద్యా(ఓట్ కమ్ బేసేడ్ ఎడ్యుకేషన్- ఓబీఇ) విధానం అమలు ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుదల సాధించవచ్చుని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం అంతర్గత నాణ్యత హామీ సెల్ ఆధ్వర్యంలో ఓబిఇ పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వ హించారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వెంకటశివ రిసోర్స్ పర్సన్‌గా హాజరై తదితర అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. అలాగే ఈ వర్క్‌షాప్ విజయవంతంపై డైరెక్టర్‌తో పాటు ఏఓ డా.రవికుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఐక్యూఏసి డీన్ డా.కోటేశ్వరి మార్గదర్శకత్వంలో కోఆర్డినేటర్ నాగరాజు సమన్వయంతో నిర్వహించారు. అలాగే అసోసియేట్ కోఆర్డినేటర్లు దుర్గకిశోర్, జ్ఞాన వెంకట్, సత్యానంద్, కళ్యాణ్ చక్రవర్తి, శివకృష్ణ కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఉపాధిని దెబ్బ కొట్టే విబి జీ రామ్ జీని రద్దు చేయండి

**- సీపీఎం డిమాండ్**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకి పేద రైతులకి ఇతర వృత్తి దారులకి పని కల్పించి ఆకలి చావులు వలస నివారణ తగ్గించ డానికి తోడ్పడిన 2005 మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పతకం చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గం అని వీబీ జీ రామ్ జీ రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసినట్టు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు నాయకులు సుధీర్ కుమార్‌లు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుస్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కరపత్రాలు ఆవిష్కరణ చేసిపట్టణంలో ఇందిరమ్మ కాలనీ పీటీయం కాలనీలో ఇంటింటికి ఉపాధి అవ స్యకతను ప్రచారం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 2014 నుండి ఈ పతకం రద్దు వలన కార్పొరేట్ల కు ప్రయో జనం కొరకు అనేక మార్లు కేంద్రం ఒత్తిడి తెచ్చినప్పటికి తీవ్ర ఉద్యమాల వలన కేంద్రం వెనక్కి తగ్గిందని తెలిపారు. బడ్జెట్, పని దినాలు తగ్గించడం రాష్ట్రాల మీద భారం వేయడం క్రమంగా ఎత్తివేయడం కూటమి ప్రభుత్వ ప్రణాళిక లో భాగం అన్నారు. గ్రామాలను మూడు రకాలుగా విభజించి పని అనేది ఎవరికీ ఎప్పుడు ఇవ్వాలో రాజకీయ నాయకుల పెత్తనం ఉంటుందని తెలిపారు. కాబట్టి ఉపాధి లేని చట్టంను రద్దు చేసి పాత చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్య దర్శి డి.భాగ్యలక్ష్మి, స్వప్న మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ యూనియన్ మండలం ప్రెసిడెంట్ యం.చెన్నయ్య గంగాధర్‌లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు దుకాణాలలో పోలీసుల తనిఖీలు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో గంజాయి, తదితర మత్తు పదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా దుకాణాలు, పెట్టీ షాపులు, అలాగే పాఠశాలలు, కళాశాలల సమీపంలోని అంగళ్లలో ఆయా పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వ హించారు. ఈ తనిఖీల సందర్భంగా గంజాయి, గంజాయి కలిగిన పదార్థాలు లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించి నట్లు లేదా నిల్వ చేసినట్లు గుర్తించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాల విక్రయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉన్న పక్షంలో సమీప పోలీస్ స్టేషన్?కు లేదా డయల్ 100 / 112 ద్వారా సమాచారం అందించాలని ప్రజలను పోలీసులు కోరారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కలెక్టర్‌తో సమావేశం

- భీమవరం గ్రామ భూ సమస్యలు, పట్టా భూముల మంజూరుకు ప్రజాప్రతినిధుల వినతులు
- సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నేతృత్వంలో భేటీ






**నాయుడుపేట - సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్?తో కీలక సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు పాల్గొని నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాయుడుపేట మండలం భీమవరం గ్రామానికి సంబంధించిన భూ సమస్యలు, పట్టా భూముల మంజూరు అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ, తక్షణ పరిష్కారం కోసం వినతి పత్రాలను ఎమ్మెల్యే ద్వారా జిల్లా కలెక్టర్?కు అందజేశారు. భూ వివాదాల వల్ల అభివృద్ధి పనులు నిలిచి పోతున్నాయని, రైతులు, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులు, ప్రజలకు మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భీమవరం గ్రామ ఉప సర్పంచ్ గోనుబాబు, చిల్లకూరు సొసైటీ డైరెక్టర్ పెళ్లకూరు గోపాల్, తుపాకుల గోపాల్, కోటపూరి వెంకటసుబ్బయ్య, ఆయికట్టుదారు ప్రెసిడెంట్ పంచాయతీ పెంచలయ్యతో పాటు పలువురు గ్రామ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "నియోజకవర్గ అభివృద్ధికి అధికార యంత్రాంగంతో సమన్వయంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం" అని చెప్పారు.

## ఉప్పరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి!

### -జిల్లా అధ్యక్షులు ఉప్పర గోనబావి గోపాల్

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** సగరులు, ఉప్పరులు రాజకీయ, వ్యాపార, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి చెందుతామని కర్నూలు జిల్లా సగర సంఘం అధ్యక్షులు ఉప్పర గోనబావి గోపాల్ అన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని ఉప్పరకట్ట పెద్దమ్మవ్వ దేవాలయం దగ్గర సగరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ముందుగా పెద్దమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు చేసి సగరుల కులదైవం భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఉప్పర గోనబావి గోపాల్ హాజరై మాట్లాడారు. సగరులు ఐక్యతతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ప్రస్తుత సమాజంలో సగరులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండలాల ఉప్పర కుల పెద్దలు, సగరులు పాల్గొన్నారు. అనంతరం కొంతమంది సగరులు అభివృద్ధికి జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్ కి విరాళాలు అందించారు.

**పత్తికొండ మండలం నూతన కమిటీ ఎన్నిక :**

పత్తికొండ మండల సగర ఉప్పర నూతన కమిటీని జిల్లా అధ్యక్షులుఉప్పర గోనబావి గోపాల్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సింగాపురం ఉప్పర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పర బాలప్ప, గౌరవ అధ్యక్షులుగా టీచర్ నరసింహమూర్తి, ఉపాధ్యక్షులుగా జూటూరు శ్రీనివాసులు, ట్రెజరర్ గా నరసింహమూర్తి, సహాయ కార్యదర్శిగా కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ల తో పాటు మరి కొంతమందిని సభ్యులు ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగాపురం వెంకటేశ్వర్లు, ఉప్పర బాలప్ప మాట్లాడుతూ... సగరుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.



## ప్రభుత్వం-ప్రజల మధ్య

# వారధిగా పత్రికల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం
- ఉదయం దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో పత్రికలు వారధిగా పనిచేస్తున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఉదయం తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్‌ను మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి ఆమె ఆవిష్కరించారు. మంగళవారం సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ విలేకరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే, మాజీ ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం దినపత్రిక క్యాలెండర్?ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాకు కీలకమైన పాత్ర ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో పత్రికలు నిరంతరం సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి బాధ్యతాయుత పాత్ర నిర్వహిస్తున్న పత్రికలను ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిష్పక్షపాత వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మీడియా సంస్థలు సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే పత్రికలకు ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, చిల్లకూరు పీఏసీఎస్ డైరెక్టర్ పెళ్లకూరు గోపాలకృష్ణ, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జీవీఆర్ నాయుడు పాల్గొన్నారు. అలాగే పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఓజిలి టీడీపీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, సూళ్లూరుపేట టీడీపీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, టీడీపీ నాయకులు పార్థసారథి, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసల గంగా ప్రసాద్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, టీడీపీ నాయకులు షేక్ ఖలీల్?తో పాటు పలువురు నాయకులు, విలేకరులు హాజరయ్యారు.



## ప్రత్యేక నిధులతో

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- మీడియాతో కలిసి సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి యజ్ఞం
- మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలపై స్పష్టమైన హామీ
- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



**పెళ్లకూరు- సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా కీలక భాగస్వాములుగా వ్యవహరించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా వారధిలా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తోందని కొనియాడారు. 2024 ఎన్నికల సమయంలో మీడియా మిత్రులు తనకు అన్నదమ్ముల్లా అండగా నిలిచారని, ఆ సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా మీడియా అందిస్తున్న మద్దతు తనకు అపారమైన ధైర్యాన్ని ఇస్తోందన్నారు.

**సేవే రాజకీయాల్లోకి రావడానికి కారణం**

పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు నేరుగా మెసేజ్?లు, ఫోటోల ద్వారా తమ సమస్యలను తనకు తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రతి సమస్యను పరిశీలించి, సత్వర పరిష్కారంతో బాధితులకు అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.

**జర్నలిస్టుల చిరకాల కోరికకు పరిష్కారం**

మీడియా సోదరుల చిరకాల కోరికైన ఇళ్ల స్థలాల విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని స్పష్టంగా తెలిపారు.

**నిధుల వరదతో అభివృద్ధి వేగం**

సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల మంత్రులు, గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి ప్రత్యేక నిధులు తీసుకువస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు.

**వాస్తవాలను వెలుగులోకి తేవాలి**

ఈ సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నియోజకవర్గ ప్రజా సమస్యలను వాస్తవాల ఆధారంగా ప్రచురించి అభివృద్ధికి సహకరించాలని మీడియా మిత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, చిల్లకూరు పిఎసిఎస్ డైరెక్టర్ గోపాలకృష్ణ, జివిఆర్ నాయుడు, వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా తెలుగు యువత నాయకులు, మహిళా నాయకులు, అలాగే నియోజకవర్గంలోని వివిధ పత్రికల రిపోర్టర్లు, టీవీ ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.




